క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



రౌతులపూడి హైస్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జానకీదేవి

రౌతులపూడి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నవరం లయన్స్‌క్లబ్ చైర్మన్ పర్వత జానకీదేవి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్ష ణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంర క్షించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠ శాల హెచ్‌ఎం కోళ్ల రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకుడు పర్వత వివేక్, సచివాలయ కన్వీనర్ అల్లు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తుని రూరల్: మండలంలోని వి.కొత్తూరు ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ లలిత బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అతిథి అధ్యాపకులు కామర్స్, రసాయన శాస్త్రంలో బోధించాల్సి ఉందన్నారు. పీజీతో పాటు ఎస్‌ఈటీ, ఎస్‌ఈటీ, పీహెచ్‌డీ అర్హత కలి గిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తగిన ధ్రువపత్రాలతో ఈ నెల 18న ఉదయం పది గంటలకు డెమో క్లాసుకు హాజరు కావాలని కోరారు.

18, 19 తేదీల్లో గాతా రహే మేరా దిల్

తుని: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల వ్యవస్థా పక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18, 19 తేదీల్లో గాతా రహే మేరా దిల్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ మూర్తి బుధవారం తెలిపారు. విద్యార్థులకు ఆటలు, పాటలు, యోగా తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. విశాఖ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన శ్రీప్రకాష్ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

వనదుర్గ అమ్మవారికి ప్రత్యంగిర హోమం



వనదుర్గ అమ్మవారికి ప్రత్యంగిర హోమం పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం: అమావాస్యను పురస్కరించుకుని రత్నగిరిపై వనదుర్గ అమ్మవారికి బుధవారం ప్రత్యంగిర హోమం నిర్వహించారు. ఉదయం తొమ్మిది గంటలకు పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హోమం ప్రారంభించారు. 11 గంటలకు హోమగుండం లో హోమద్రవ్యాలు సమర్పించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నీరా జన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. వేద పండితులు యనమండ్ర శర్మ, గంగాధరబట్ల గంగబాబు, చిట్టెం వాసు, చల్లపల్లి ప్రసాద్, కూచుమంచి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తీశారు.. వదిలేశారు



ప్రధాన రహదారిని అనుకుని కాలువ వద్దే వదిలేసిన వ్యర్థాలు

ఏలేశ్వరం: పట్టణ పరిధిలోని తిమ్మరాజు చెరువు ప్రధాన పంట కాలువలో వ్యర్థాలు తీసి నెలరో జులు దాటినా ఇప్పటి వరకు వాటిని వేరే ప్రాం తానికి తరలించ లేదు. తిమ్మరాజు చెరువు ప్రధాన పంట కాలువలో చెత్తను తొలగించాలని రైతులు ఆందోళన చేయడంతో నెలరోజుల క్రితం అధికారులు స్పందించి కాలువలో చెత్తను తీశారు. అప్పటి నుంచి చెత్తను అలాగే వదలే శారు. దీంతో ఆ వ్యర్థాలు మళ్లీ కాలువలోనే పడు తున్నాయి. దీనికి తోడు ప్రధానరహదారి చెంతనే చెత్తను వదిలి వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి వ్యర్థాలను వేరే ప్రాంతానికి తరలించాలని రైతులు కోరుతున్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తొండంగి: ఒంటిమామిడి, అన్నయ్యపేట, ఏవీ నగరం సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డీఈఈ రత్నాలరావు బుధవారం తెలిపారు. తొం డంగి, కృష్ణాపురం, పి.అగ్రహారం, ఒంటిమా మిడి, దానవాయిపేట, ఏవీ నగరం, కొమ్మనాప ల్లి, సీతారామపురం, శృంగవృక్షం, పెరుమాళ్ల పురం, పాతచోడుపల్లిపేట, కొత్తచోడుపల్లిపేట, దానవాయిపేట, అన్నయ్యపేట, జీఎం పేట, ఎర్రయ్యపేట, పైడికొండ, వేమవరం, ఆనూరు గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

పాడిరైతులకు కొండంత అండ

- జగనన్న పాలవెల్లువతో ఆర్థిక ప్రయోజనం
- లీటరుకు రూ.97.96 గిట్టుబాటు ధర
- ఆసక్తి కనబరుస్తున్న అన్నదాతలు



పీఈ చిన్నాయపాలెంలో జగనన్న పాల కేంద్రానికి పాలు పోసిన మహిళా రైతు

తొండంగి: పాడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోనే పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి పాలను సేకరిస్తోంది. మార్కెట్ ధర కన్నా లీటరుకు రూ.10 నుంచి రూ.18 వరకూ అధికంగా అందిస్తోంది. పాలకు గిట్టుబాటు ధర కల్పించడంతో రైతులు ఉత్సాహం గా పాల సేకరణ కేంద్రాలకు పాలు పోస్తున్నారు. ప్రైవేటు డెయిరీల దోపిడీకి చెక్ పెట్టి పాలకు గిట్టు బాటు ధర కల్పించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

47 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు

జగనన్న పాలవెల్లువ పథకంలో భాగంగా తుని నియోజకవర్గంలో 47 పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కోటనందూరు మండలంలో 2 వేల ఆవులు, 7200 గేదెలు ఉండగా 11 పాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తుని మండ లంలో 7 వేల ఆవులు, 4 వేలు పాడి గేదెలు ఉం డగా 19, తొండంగి మండలంలో ఆవులు 5203, గేదెలు 21508 ఉండగా 17 పాలసేకరణ కేంద్రా లను ప్రారంభించారు. తొండంగి మండలంలోని 1688 మంది రైతులు పాలవెల్లువ పథకంలో రిజిస్టర్ అయ్యారు. ప్రస్తుతం రోజుకు 4 వేల లీటర్ల పాలను ఈ కేంద్రాల ద్వారా సేకరిస్తున్నారు.

గిట్టుబాటు ధర

ఆవు పాలలో కొవ్వుశాతం 3.5 నుంచి 5.4 శాతం ఉండాలి. సాలిడ్ నాట్ ఫ్యాట్ (ఎస్‌ఎన్‌ఎఫ్) 8 నుం చి 8.5 వరకూ ఉండాలి. గేదె పాలలో ఎస్‌ఎన్‌ఎఫ్ 8.5 నుంచి 9.0 వరకూ ఉండాలి. దీని ప్రకారం వెన్నశాతం 12.5 శాతం ఉంటే లీటరుకు రూ.97.92 ధర చెల్లిస్తారు. ప్రైవేటు పాల కేంద్రాల్లో ఆవు పాలకు లీటరుకు రూ.35 నుంచి రూ.40, గేదె పాలకు రూ.70 నుంచి రూ.80 వరకూ మాత్రమే ఇస్తున్నారని రైతులు తెలిపారు. జగనన్న పాల వెల్లువ కేంద్రాల్లో లీటరుకు రూ.20 వరకూ అదనం గా వస్తోందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు గిట్టుబాటు ధర



మండల వ్యాప్తంగా 17 గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలు ప్రారంభించాం. వెటర్నరీ అసిస్టెంట్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల సేకరణ చేస్తున్నారు. వెన్న శాతం ఆధారంగా ప్రైవేటు కేంద్రాల కంటే అధి కంగా గిట్టుబాటు ధర లభించడంతో పాడి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

–లలిత, వెటర్నరీ వైద్యురాలు, తొండంగి

1.5 లీటర్ల పాలకు రూ.152 వచ్చింది



జగనన్న పాలవెల్లువలో భాగం గా ఇటీవల మా గ్రామంలో పాల సేకరణ కేంద్రం ఏర్పాటు చేశారు. మా గేదె పాలను ఈ కేంద్రానికి పోస్తున్నాం. లీట రుకు రూ.97.92 చొప్పున లీట రున్నర పాలకు రూ.152 వచ్చింది. గతంలో ప్రైవేటు కేంద్రాలకు పాలు పోస్తే తక్కువ ధర చెల్లిం చేవారు. ప్రస్తుతం గిట్టుబాటు ధర లభిస్తోంది.

–సిరిపిరెడ్డి సునీత, పాడి రైతు, పీఈ చిన్నాయపాలెం

ఆదరణ పథకం సొమ్ములు ఇప్పించాలని వినతి



ప్రత్తిపాడులో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్బలక్ష్మికి వినతిపత్రం అందిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు

ప్రత్తిపాడు: వృత్తి పనిముట్ల కోసం 2018లో తాము చెల్లించిన సొమ్ములను తిరిగి ఇప్పించాలని విశ్వబ్రా హ్మణ సంఘ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధ వారం బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ వీఎస్ సుబ్బలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ధరణాలకోట శ్రీను మాట్లాడుతూ ఆద రణ పథకంలో వృత్తి కార్మికులకు పనిముట్లు, చిన్న సైజు పరికరాలు బీసీ కార్పొరేషన్ ద్వారా మం జూరు చేస్తామని 2018లో అప్పటి అధికారులు చెప్పడంతో ఒక్కొక్క కార్మికుడు రూ.2,950 వం తున బ్యాంకుల ద్వారా డీడీల రూపంలో చెల్లిం చారన్నారు. అప్పట్లో కొంత మందికి పనిముట్లు, మరికొంత మందికి సొమ్ము వాపస్ ఇచ్చారని తెలి పారు. కాగా అధిక శాతం కార్మికులకు నగదు కానీ, పనిముట్లు కానీ మంజూరు చేయలేదని చెప్పారు. ఈ మేరకు పనిముట్లు మంజూరు కాని కార్మికులు చెల్లించిన నగదును తిరిగి ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ చేసి, తగు చర్యలు తీసుకుం టామని బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్బలక్ష్మి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు మానేపల్లి సత్తిబాబు, అనుపోజు నాగ బాబు, కొసనా అప్పలరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వేను వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి సుబ్బలక్ష్మి

ప్రత్తిపాడు: నియోజకవర్గంలో జరుగుతున్న ఇంటిం టా ఓటర్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి సూచిం చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావే శపు హాలులో ఓటర్ల సర్వేపై రాజకీయ పార్టీల ప్రతి నిధులు, ఎన్నికల సిబ్బందితో బుధవారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలో సుమారు 70 శాతం ఇంటింటా సర్వే పూర్తయ్యింద న్నారు. 1.60 లక్షల ఓటర్లను సర్వే చేశామన్నారు. సర్వే నిష్పక్షపాతంగా జరుగుతోందని, ఏమైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని బీఎ ల్‌ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచిం చారు. నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో కొం తమంది పలు చోట్ల ఓటర్లుగా నమోదై ఉన్నారని, వాటిని తక్షణమే సరి చేయాలని వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీను, లంపకలోవ సొసైటీ చైర్మన్ గొంతిన సురేష్ కోరారు. వారంవారం ఓటరు జాబితా సర్వేపై నివేదికను రాజకీయ పార్టీలకు అందజే యాలని బీజేపీ నాయకుడు శింగిలిదేవి సత్తిరాజు కోరారు. సమావేశంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శం ఖవరం, రౌతులపూడి తహసీల్దార్లు పీవీవీ గోపాల కృష్ణ, జి.చిన్నారావు, కె.సుబ్రహ్మణ్యం, జి.భీమా రావు, ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కేపీ కొండలరావు, పీసీసీ సభ్యుడు ధరణాలకోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేం



ఏలేశ్వరంలో ర్యాలీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఏలేశ్వరం: ప్రతిఒక్కరూ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, జెడ్పీ టీసీ సభ్యురాలు నీరుకొండ రామకుమారి సూచిం చారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా బుధవారం నాభూమి–నాదేశం, నేలతల్లికి నమస్కారం వీరు లకు వందనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చింద న్నారు. ప్రతిఒక్కరూ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తొలుత జాతీయజెం డాను ఆవిష్కరించి మట్టితో ప్రతిజ్ఞ చేశారు. అనం తరం పట్టణంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు కొప్పుల బాబ్జీ, పసల సూరిబాబు, సర్పంచ్ వీరం రెడ్డి నాగబార్గవి, నీరుకొండ సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కార గ్రహీతలకు సత్కారం



జగ్గంపేటలో చంద్రనాయుడును సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేత రఘురాం తదితరులు



ఏలేశ్వరంలో వీఆర్వో కిషోర్‌ను సన్మానిస్తున్న సచివాలయ సిబ్బంది

ఏలేశ్వరం: ఉత్తమ వీఆర్వోగా అవార్డు అందుకున్న అవసరాల కిషోర్‌ను బుధవారం పట్టణంలో ఘనం గా సన్మానించారు. స్థానిక 7వ సచివాలయంలో వైఎస్సార్ సీపీ నేత కోరాడ ప్రసాద్, సచివాలయ సిబ్బంది కిషోర్‌ను శాలువా, పూలమాలతో సత్క రించారు. వీఆర్వోగా కిషోర్ అందిస్తున్న సేవలను కొనియాడారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రనాయుడు సేవలు అభినందనీయం

జగ్గంపేట: విద్యార్థుల అభ్యున్నతి, కళాశాల అభి వృద్ధికి కృషి చేస్తున్న జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రనాయుడు సేవలు అభినందనీయమని రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవా దళ్ కార్యదర్శి ఒమ్మి రఘురాం అన్నారు. స్వాతం త్ర్య వేడుకల్లో ఉత్తమ సేవా అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ చంద్రనాయుడును బుధవారం కళా శాలలో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నేతలు, అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్‌కు పదోన్నతి



జగ్గంపేటలో ఎస్సై విద్యాసాగర్‌ను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు

జగ్గంపేట: స్థానిక ఎస్సై విద్యాసాగర్‌కు సీఐగా ప్రమోషన్ వచ్చింది. ఈ మేరకు బుధవారం ఉన్న తాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సీఐగా పదోన్నతి పొందిన విద్యాసాగర్‌కు ప్రజా ప్రతిని ధులు, అధికారులు అభినందనలు తెలిపారు. జగ్గం పేట పోలీస్‌స్టేషన్‌లో విద్యాసాగర్‌ను జగ్గంపేట ఎం పీపీ అత్తులూరి నాగబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, మండల సచివాలయాల కన్వీనర్ బం డారు రాజా, భూపాలపట్నం ప్రసాద్ తదితరులు శాలువా, పూలమాలతో సత్కరించారు. జగ్గంపేట ఎస్సైగా విద్యాసాగర్ చేసిన సేవలను కొనియా డారు. అలాగే ఆర్‌పీఐ సౌత్ ఇండియా కార్యదర్శి పులి ప్రసాద్, పారిశ్రామిక వేత్త కర్రి రామచంద్రా రెడ్డి ఎస్సై విద్యాసాగర్‌ను సత్కరించి అభినంద నలు తెలిపారు.

శాశ్వత భూహక్కు పత్రాల పంపిణీ



వేములపాలెంలో రైతులకు భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్న రెవెన్యూ అధికారులు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని వేములపాలెంలో భూముల యజమానులకు బుధవారం శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. జగనన్న శాశ్వత భూ హక్కు–భూ రక్ష పథకంలో భాగంగా భూముల రీ సర్వే పూర్తయిన వారికి వీఆర్వో తోట రామలింగేశ్వరరావు భూహక్కు పత్రాలు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతో పారదర్శకంగా భూముల రీ సర్వే చేసి భూ రికార్డులను తయారు చేశామన్నారు. గ్రామంలో 380 మంది రైతులకు సం బంధించిన భూములను సర్వే చేసి రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు చందక నాని, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'తో మెరుగైన వైద్య సేవలు



గోకవరంలో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఏఎన్‌ఎం బేబిని సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గోకవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని వైఎ స్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు అన్నారు. స్థానిక సంజీవయ్య నగర్‌లో బుధ వారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వ హించారు. డాక్టర్ నిఖిత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు వైద్య సేవలందించారు. వైఎ స్సార్ సీపీ నాయకులు కార్యక్రమాన్ని పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఏఎన్‌ఎం కె.బేబిని శాలువాతో సత్క రించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ, పార్టీ నాయకులు తోలేటి రాంప్రసాద్, బొడ్డపాటి వీరచంద్రం, నందూరి బుజ్జి, హెచ్‌వీ లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

120 మందికి వైద్య పరీక్షలు



బొద్దవరంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సత్యనారాయణ



బీబీ పట్నంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రాజీవ్‌కుమార్

కోటనందూరు: మండలంలోని బొద్దవరంలో విశ్వ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధ వారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిం చారు. సంస్థ వైద్యుడు సత్యనారాయణ 120 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. రోగులు క్రమం తప్పకుండా మం దులు వాడాలని సూచించారు. ప్రతి నెలా రెండో బుధవారం ఇక్కడ జరిగే ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సం స్థ ప్రతినిధులు కోరారు.

ఉచిత వైద్య శిబిరం

రౌతులపూడి: ఎ.మల్లవరం సచివాలయ పరి ధిలోని బీబీ పట్నంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శంఖవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్‌వీవీ సత్యనారాయణ ఆధ్వర్యం లో వైద్య సిబ్బంది రోగులకు పరీక్షలు చేశారు. తొలుత గ్రామంలో ఫీవర్ సర్వే చేశారు. ఇద్దరికి జ్వరం ఉన్నట్టు గుర్తించి చికిత్స చేశారు. పం చాయతీ సిబ్బంది మురికినీటి కాలువల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. కార్యక్రమం లో సర్పంచ్ వి.సత్యనారాయణ, డాక్టర్ రాజీవ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది మల్లికార్జునరావు, కె.విజయకుమారి, ఎం.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

తాటాకిళ్లు దగ్ధం



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఏలేశ్వరం: స్థానిక అంబేడ్కర్ నగర్‌లో బుధ వారం రెండు తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. వివరా ల్లోకి వెళితే.. పట్టణం లోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన తుమ్మలపల్లి బాబూరావు రిక్షా కార్మికు డుగా పనిచేస్తున్నాడు. పేకేటి మరియమ్మ కూలీ పనులు చేసుకుంటుంది. బుధవారం సాయంత్రం వీరు ఇంటి వద్ద లేని సమ యంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించి తాటాకిళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదానికి కారణం తెలియరా లేదు. స్థానికుల సమాచారంతో ప్రత్తిపాడు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

అలరించిన విద్యుత్ దీపాలంకరణ



విద్యుత్ కాంతుల నడుమ సత్యదేవుని తూర్పు రాజగోపురం

అన్నవరం: స్థానిక శ్రీవీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రావణ శుద్ధ పాడ్యమి గురువారం సత్య దేవుని ఆవిర్భావ (సత్య విదియ) వేడు కలు ప్రారంభించనున్నారు. ఈ నేప థ్యంలో సత్యదేవుని ఆలయం, రాజగో పురాలు, ఆలయ ప్రాంగణం, ఇతర ఆలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. దీనిలో భాగంగా స్వామివారి తూర్పు రాజగోపురాన్ని రం గు రంగుల విద్యుత్ దీపాలతో అలం కరించారు.

రేపు మండల సమావేశం

కొత్తపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వ సభ్య సమావేశం జరగనుంది. ఎంపీపీ కారే సుధ అధ్యక్షతన ఈ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని ఎంపీడీఓ అబ్రహం లింకన్ బుధవారం తెలిపారు. దీనికి అన్ని శాఖల అధికారులు తన ప్రగతి నివేదికతో హాజరు కావాలని సూచించారు.

ఈ-కోర్టు సర్వర్ ప్రారంభం



ప్రత్తిపాడులో ఈ-కోర్టు సర్వర్‌ను ప్రారంభిస్తున్న న్యాయమూర్తి భాను

ప్రత్తిపాడు: స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో కక్షిదారులకు ఈ-కోర్టు సర్వర్ అందుబాటులో ఉంటుందని న్యాయమూర్తి కాటం భాను తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో నూతనం గా ఏర్పాటు చేసిన ఈ-కోర్టు సర్వర్‌ను మంగళ వారం న్యాయమూర్తి కాటం భాను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-కోర్టు సర్వర్ ద్వారా కక్షిదారులు వారి కేసు వివ రాలు, కేసు వాయిదాలు, డొకెట్ ఆర్డర్, తీర్పులను తెలుసుకోవచ్చని తెలిపారు. అనంతరం న్యాయ వాదులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్) అడ్‌హక్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ బుగత శివ, బార్ ప్రతినిధులు బొం గులూరి మధుబాబు, రమణం వెంకట్రావు, పోతుల జోగేష్, పిల్లి బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని ధర్మవరం జాతీయ రహదారిపై బుధవారం జరిగిన ప్రమా దంలో ఐదుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. జగ్గంపేట మండలం రామవరం నుంచి ధర్మవరంలోని ఇటుక బట్టీల్లో పని నిమిత్తం కొంత మంది కార్మికులు ఆటోలో బయలు దేరారు. ధర్మవరంలో రోడ్డు పక్కన ఆటో నిలిపి ముగ్గురు కిందకు దిగారు. అదే సమయంలో రాజమహేంద్ర వరం వైపు నుంచి వస్తున్న వ్యాన్ ఆటోను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో జగ్గంపేట మం డలం రామవరం గ్రామానికి వెన్నెపు వీరబాబు, జక్కాటి చిట్టిబాబు, దండు వెంకటరమణ, గాది వెంకన్న, దనకొండ దుర్గాప్రసాద్ గాయపడ్డారు. క్షతగాత్రులను వైద్యనిమిత్తం ప్రత్తిపాడు కమ్యూ నిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడిన వెన్నెపు వీరబాబు, జక్కాటి చిట్టిబా బులను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జగ్గంపేట: కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు జగ్గంపేట ఎస్సై విద్యాసాగర్ బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే...కిర్లం పూడి మండలం బూరుగుపూడికి చెందిన బత్తిన వీరరాఘవులు (66) ఈ నెల 14న జగ్గంపేట మం డలంలోని రామవరం గ్రామానికి వ్యక్తిగత పనుల నిమిత్తం వచ్చాడు. తిరిగి బూరుగుపూడి నడిచి వెళు తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన వీరరాఘవులను స్థానికులు జగ్గంపేట సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడం తో బుధవారం మృతి చెందాడు. మృతుడి అల్లుడు కె.వీరవెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విద్యా సాగర్ తెలిపారు.

గుండెపోటుతో ఎంపీటీసీ సభ్యుడు మృతి



దొంగబాబు (ఫైల్)

కిర్లంపూడి: చిల్లంగి ఎం పీటీసీ సభ్యుడు కాళ్ల దొం గబాబు మంగళవారం అర్ధ రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. టీడీపీ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, తోట సుబ్బారావు నాయుడుతో పాటు పలువురు స్థానిక నాయకులు బుధవారం చిల్లంగిలో దొంగబాబు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతుల నెహ్రూ, పలు పార్టీల నాయకులు దొం గబాబు చివరిమజిలీ యాత్రలో పాల్గొన్నారు.